

స్టాళ్లను పరిశీలిస్తున్న మంత్రి సత్యకుమార్ - కాణిపాక ఆలయ శకటం - వ్యవసాయశాఖ శకటం

మురిసిన మువ్వన్నెల జెండా





చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 15: మువ్వన్నెల జెండా మురిసింది. ప్రభుత్వ- ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలు, ఊరూరా రెపరెపలాడింది. చిత్తూరులోని పోలీసు పరేడ్ మైదానంలో 78వ స్వాతంత్ర్య దిన వేడుకలను గురువారం ఉదయం నిర్వహించారు. రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ జెండా ఎగురవేసి పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠతో కలిసి టాప్‌లేని వాహనంలో పరేడ్‌ను పరిశీలించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 400 మందికి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. అలాగే, స్వాతంత్ర్య సమరయోధుడు, పలమనేరువాసి టి.సి.రాజన్‌కు మంత్రి సత్యకుమార్ యాదవ్ పాదాభివందనం చేశారు. శాలువా కప్పి, జ్ఞాపిక బహూకరించి సత్కరించారు. అంతకుముందు శకటాల ప్రదర్శన, మెగా చెక్కుల పంపిణీ చేపట్టారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్, థామస్, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, కడా ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, మేయర్ అముద, డీఆర్వో పుల్లయ్య, డీఎఫ్‌వో చైతన్య కుమార్, అసిస్టెంట్ కలెక్టరు హిమవంశీ తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు, పోటీలో గెలిచిన స్టాళ్లకు మంత్రి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం నాలుగు గంటల పాటు కొనసాగింది.



స్వాతంత్ర్య స్ఫూర్తితో అభివృద్ధికి అడుగులు

- అర్హులందరికీ 'సూపర్ సిక్స్' పథకాలు
- మెగా డీఎస్సీతో జిల్లాకు 1470 టీచర్ పోస్టులు
- కుప్పంలో ఫ్రూట్ కేర్ యాక్టివిటీ అమలు చేస్తాం
- 78వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి సత్యకుమార్

చిత్తూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య స్ఫూర్తితో నవ్యాంధ్ర అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కుల మతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ సూపర్ సిక్స్‌తో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం స్వాతంత్ర్య



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి, తదితరులు

దిన వేడుకల సందర్భంగా ఆయన జాతీయ పతకాన్ని ఎగురవేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు సాధించిన ప్రగతి, ఈ ఏడాది చేయబోయే అభివృద్ధి, అందించే సంక్షేమం గురించి మంత్రి వివరించారు. ఆయన మాటల్లోనే..

● మెగా డీఎస్సీతో జిల్లాకు 1470 టీచరు పోస్టుల్ని డిసెంబరులోగా భర్తీ చేస్తాం. కుప్పం, పలమనేరు, పుంగనూరు పట్టణాల్లో అన్న క్యాంటీన్లను ప్రారంభించి, రూ.5కే పేదల కడుపు నింపుతున్నాం. జిల్లాలోని 32 మండలాల్లో 44 చంద్రన్న సంచార రథాలతో ఇంటింటికీ వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఎన్టీఆర్ ఆరోగ్య సేవ కింద జిల్లాలో జూన్ నుంచి ఇప్పటివరకు 10719 మందికి రూ.7 కోట్లు ఖర్చు చేశాం. 1457 మంది పరీక్షలు చేసి సదరం సర్టిఫికెట్లను అందించాం.



టీసీ రాజన్‌కు సన్మానం

● కుప్పంలో ఇజ్రాయెల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా 92 లక్షల కూరగాయల అంటు మొక్కలు ఉత్పత్తి చేసి రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సరఫరా చేస్తున్నాం. కుప్పం నియోజకవర్గంలో రూ.6.80 కోట్లతో ఫ్రూట్ కేర్ యాక్టివిటీ అమలు చేస్తున్నాం. 90 శాతం, 70శాతం రాయితీతో బిందు సేద్యం.. 55, 45 శాతం రాయితీతో తుంపర్ల సేద్యానికి రుణాలు అందిస్తున్నాం.

● ఇక నుంచి ఇళ్ల నిర్మాణానికి కేంద్రం వాటా 60శాతం, రాష్ట్ర వాటా 40 శాతం కలిపి రూ.4 లక్షలు అందించనున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో 3, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాన్ని అందిస్తాం.

● జూలై 8 నుంచి ఇసుక ఉచిత విధానాన్ని అమలు చేస్తున్నాం. తొలుత నిల్వ కేంద్రాల్లోని ఇసుకను తరలిస్తున్నాం. చిత్తూరు రూరల్ మండలంలోని పాలూరు, దిగువమాసపల్లి.. గంగవరం మండలంలోని బైరెడ్డిపల్లె క్రాస్‌లోని స్టాకు పాయింట్ల నుంచి ఇసుకను అందిస్తున్నాం.

● హంద్రీనీవా ప్రాజెక్టులోని పుంగనూరు, కుప్పం బ్రాంచి కెనాల్ పూర్తి చేయడమే మా లక్ష్యం. ఇది పూర్తయితే 43,300 ఎకరాలకు సాగు.. 4 లక్షల మందికి తాగునీరు అందుతుంది.

● జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా 97 కిలోమీటర్ల మేర బెంగుళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం.. 75 కిలోమీటర్ల మేర చిత్తూరు- తచ్చూరు సిక్స్‌లైన్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఈ ఏడాది చివరికి పూర్తవుతుంది. జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు సైతం ప్రయాణికుల సౌకర్యార్థం 43 కొత్త ఆర్టీసీ బస్సుల్ని కేటాయించాం.





జలాసనంతో జెండా ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పుంగనూరు సమీపంలోని ఓ బావిలో కొందరు జలాసనంతో జాతీయ జెండాలు ప్రదర్శించారు. బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర నేత పి.అయూబ్‌ఖాన్, విశ్రాంత ఉద్యోగులు సుబ్రహ్మణ్యం, రామప్ప జాతీయ జెండాలను నీటిలో ప్రదర్శించారు. - పుంగనూరు రూరల్





రాష్ట్రస్థాయి అవార్డులు

బొమ్మ సముద్రం పాఠశాలకు..



గుడిపాల మండలం బొమ్మసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల రాష్ట్ర స్థాయి ఆదర్శ పాఠశాలగా ఎంపికైంది. స్వాతంత్ర దిన వేడుకల సందర్భంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా హెచ్‌ఎం విజయలక్ష్మి అవార్డును అందుకున్నారు.
- గుడిపాల

ఎస్ఆర్‌పురం పాఠశాలకూ..



రాష్ట్ర స్థాయిలో పదో తరగతి పరీక్షలో జడ్పీ పాఠశాలల విభాగంలో వంద శాతం ఉత్తీర్ణత పొంది.. అత్యుత్తమ సరాసరి మార్కులు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా శ్రీరంగరాజపురం ఎంపికైంది. విజయవాడలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు జ్ఞాపిక అందుకున్నారు.
- శ్రీరంగరాజపురం

వీరి పనితీరు 'ఉత్తమ'మట!

- వైసీపీ భక్త పోలీసు అధికారులకు 'కూటమి' ప్రశంస
- స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రిచే ప్రశంసా పత్రాల అందజేతపై విమర్శలు

చిత్తూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వైసీపీ భక్త అధికారుల పనితీరు ఉత్తమమంటూ 'కూటమి' ప్రభుత్వం ప్రశంసించింది. అలాంటి పోలీసు అధికారులకు గురువారం జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టరు సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ ప్రశంసా పత్రాలు అందజేశారు. అధికార పార్టీతో అంటకాగి ఏకపక్షంగా పనిచేసి.. అక్రమ కేసులతో నాటి ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టిన వారిని ఉత్తమ అధికారులుగా ఎంపిక చేయడం విమర్శలకు తావిస్తోంది. కొసమెరుపు ఏమంటే.. కూటమి ప్రభుత్వం వచ్చాక వీరిలో ముగ్గురిని వీఆర్‌కు పంపగా.. ఒక డీఎస్పీని పోలీసు హెడ్ క్వార్టర్సులో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించింది.

నోట్లో గుడ్డ కుక్కి కొట్టారంటూ..

గతేడాది జూలైలో కల్లూరు సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు పెద్దిరెడ్డికి నమ్మిన బంటులా వ్యవహరించారు. గతేడాది ఆగస్టులో జరిగిన 'పుంగనూరు గొడవలు' ఘటన నేపథ్యంలో యాక్టివ్‌గా ఉన్న టీడీపీ శ్రేణుల్ని లక్ష్యం చేసుకుని కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేశారు. పులిచెర్లకు చెందిన టీడీపీ నేత, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణపై కేసు పెట్టి, హైదరాబాదులో ఉన్న అతడిని పట్టుకొచ్చారు. స్టేషనులో కాళ్లు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డ కుక్కి అత్యంత దారుణంగా కొట్టి.. ఎవరికో వీడియో కాల్‌లో చూపించారనే ఆరోపణలున్నాయి. అప్పట్లో ఇది రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఈయన్ను వీఆర్‌కు పంపించారు. గురువారం ఈయనకు ప్రశంసాపత్రాన్ని అందించారు.

హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోమని..

ఎన్నికల ముందు చిత్తూరుకు వచ్చిన డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి వైసీపీ కోసం పనిచేశారనే ఆరోపణలున్నాయి. తాజాగా ఆయన్ను పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. చిత్తూరుకు కొత్త డీఎస్పీని నియమించకపోవడంతో ఆయన్నే కొనసాగిస్తున్నారు. హెడ్‌క్వార్టర్స్‌కు రిపోర్టు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన అధికారికి ప్రశంసా పత్రం లభించడంపై విమర్శలు వస్తున్నాయి.

ఏకపక్షంగా ఆ ఇద్దరు సీఐలు..

చిత్తూరు వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డి, చిత్తూరు టూటౌన్ సీఐ ఉలసయ్యకూ ప్రశంసా పత్రాలను అందించారు. జిల్లా కేంద్రంలో అత్యంత కీలకమైన సర్కిల్ చిత్తూరు వెస్ట్. ఇక్కడికి రావాలంటే ప్రభుత్వ పెద్దల అనుగ్రహం తప్పనిసరి. గతేడాది వచ్చిన రవిశంకర్‌రెడ్డి వైసీపీకి అనుకూలంగా పనిచేసినట్లు ఆరోపణలున్నాయి. అలాగే, ఎన్నికలకు అర్నెళ్ల ముందు వచ్చిన టూ టౌన్ సీఐ ఉలసయ్య.. వైసీపీ కోసం పనిచేసి టీడీపీ శ్రేణుల్ని ఇబ్బంది పెట్టినట్లు విమర్శలున్నాయి. వీరి ఏకపక్ష తీరు.. గతంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్ కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఇద్దరినీ ప్రభుత్వం వీఆర్‌కు పంపింది. వీఆర్‌లో ఉన్నా.. ప్రశంసాపత్రాలు అందించారు.

కెమెరా యాంగిల్ మాత్రమే మారింది!

కుప్పం, ఆగస్టు 15: మూడు రోజుల క్రితం ఫొటోలో కనిపించిన గ్రానైట్ బండలు వాటి స్థానంలో యథాతథంగా అలానే ఉన్నాయి. అవి ఎక్కడికీ మాయం కాలేదు. కెమెరా యాంగిల్ మాత్రమే మారింది. వివరాలిలా ఉన్నాయి. కుప్పం మండలం కృష్ణదాసనపల్లె సమీపంలోని క్వారీలతోపాటు గుడ్లనాయనిపల్లె పంచాయతీ సమీపంలోని ఇంకో రెండు అనధికారిక క్వారీలలో గ్రానైట్ బండలు రాత్రికిరాత్రి పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా తరలిపోతున్నాయంటూ ఆంధ్రజ్యోతిలో 'అయినా ఆగలేదు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. గుడ్లనాయనిపల్లె వద్ద పోలీసులకు గ్రామస్థులు పట్టించిన గ్రానైట్ లారీ వివరాలను అధికారులు బయటపెట్టడం లేదన్నది ఇందులో ఒక అంశం. ఇందుకు సంబంధించిన ఫొటోలూ ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన కుప్పం తహసీల్దారు చిట్టిబాబు, సిబ్బందితో కలిసి బుధవారం కృష్ణదాసనపల్లె క్వారీని తనిఖీ చేశారు. క్వారీ బండలు కనిపించని ప్రాంతం ఫొటో పంపి, ఇక్కడ ఎటువంటి పనులూ జరగడంలేని వివరణ ఇచ్చారు. ఆయన తనిఖీ చేసిన ప్రదేశానికి అంతకుముందు ఆంధ్రజ్యోతి వెళ్లి ఫొటో తీసినప్పుడు పరిసరాలంతా పరుచుకున్న క్వారీ బండలు కనిపించాయి. ఈ ఫొటో కూడా ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. మరి తహసీల్దారు వెళ్లిన సమయంలో ఈ క్వారీ బండలు ఏమయ్యాయంటూ 'యాంగిల్ మారిందా .. గ్రానైట్ మాయమైందా!' అన్న శీర్షికన గురువారం మరో కథనం ప్రచురితమైంది. దీంతో క్వారీ బండలు పరుచుకుని ఉన్న మరికొన్ని ఫొటోలను తహసీల్దారు 'ఆంధ్రజ్యోతి'కి పంపారు. క్వారీ బండలు అక్కడే ఉన్నాయని, తాము తీసి ఆంధ్రజ్యోతికి పంపిన ఫొటో యాంగిల్ మాత్రమే మారిందని రెండోమారు వివరణ ఇచ్చారు. క్వారీ బండలు ఉన్నాయని అధికారులు చెప్పిన మాట వాస్తవమే కానీ, అవి అక్రమంగా ఎక్కడికీ తరలకుండా చూడాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉంది. ఇక గుడ్లనాయనిపల్లె సమీపంలోని క్వారీ వద్ద గ్రానైట్‌ను తరలిస్తున్న కంటైనర్‌ను అడ్డుకుని, గ్రామస్థులు పోలీసులకు పట్టిచ్చిన కంటైనర్ గురించి అధికారులు గురువారం కూడా ఎటువంటి వివరాలు ఇవ్వలేదు.

తహసీల్దారు పంపిన తాజా ఫొటో



ఉత్తమ సేవలకు పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వారు..



ఎస్.రాజశేఖర్, డ్వామా పీడీ



ఎస్.మనోజ్ రెడ్డి, పలమనేరు ఆర్డీవో - సి.అరుణ్‌కుమార్, ఎంఎస్, జీహెచ్ - ప్రభావతిదేవి, డీఎంహెచ్‌వో



ఎన్.ప్రభాకర్, పశుసంవర్ధకశాఖ జేడీ - గౌస్ బాషా, జిల్లా సర్వే అధికారి - హరీష్, ఎల్డీఎం



సాంబశివరెడ్డి, సీపీవో - లక్ష్మి, డీపీవో - విజయకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ - మహేష్‌కుమార్, ఐరాల తహసీల్దార్ - జి.వాసు, ప్రకృతి వ్యవసాయ సంఘం ప్రాజెక్టు మనేజరు - గోవిందయ్య, పశుసంవర్ధకశాఖ డీడీ, పుత్తూరు - శ్రీనివాస నాయుడు, ఏడీ, సోమల - రూపాసుందరి, ఏడీ, వెదురుకుప్పం - విజయలక్ష్మి, ఏపీఐఐసీ జోనల్ ఆఫీసు మేనేజర్ -రాజేంద్ర బాబు, ఏఈ, ఎస్పీడీసీఎల్, చిత్తూరు



సి.మురళి, ఆర్టీసీ కండక్టర్, చిత్తూరు-2 డిపో - టి.డి.నాయుడు, కండక్టర్, చిత్తూరు-1 - వి.డి.ప్రసాద్, ఆర్టీసీ కండక్టర్, పుంగనూరు - రవిక్రిష్ణ కుమార్, జీఎస్టీవో, చిత్తూరు-2 సర్కిల్ - హరిప్రసాద్, ఏఈవో, వాణిజ్యపన్నులశాఖ, చిత్తూరు - రణవీర్, ఈటీఏ, వాణిజ్య పన్నులశాఖ, చిత్తూరు-1 సర్కిల్ - సుబ్రహ్మణ్యం, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ - ఎ.సుదర్శన్, ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ - ఎస్.ప్రభాకర్, ఏవో, డీఆర్డీఏ - కె.ఉమావాణి, డ్వామా ఏపీడీ, చిత్తూరు



రాజశేఖర్ నాయుడు, ఏపీడీఏ, ఎస్సీఏసీ, చిత్తూరు - కృష్ణయ్య, పీఏ టు ఈఈ, నేషనల్ హైవే - ప్రసన్న వెంకటేష్, ఏఈఈ, నేషనల్ హైవే, సెక్షన్-2 చిత్తూరు - వై.మంజుల, ఏఈఈ, నేషనల్ హైవే, సెక్షన్-2 పలమనేరు - గురునాథరెడ్డి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు - ఆంజనేయులు, ఎక్సైజ్ ఎస్ఐ, చిత్తూరు - వెంకటేశులు, ఎక్సైజ్ ఎస్ఐ, చిత్తూరు - రామ్మోహన్, జిల్లా మత్స్యశాఖ అధికారి - శ్రీనివాసరావు, హౌసింగ్ ఈఈ, చిత్తూరు - రమేష్‌రెడ్డి, హౌసింగ్ డీఈఈ, చిత్తూరు.



రమణబాబు, ఫ్యాక్టరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు - డి.గోపి, ఇరిగేషన్ ఏఈఈ, చిత్తూరు - ఎన్‌సీ విక్రమ్, ఇరిగేషన్ ఏఈఈ, చిత్తూరు - ఎన్.వెంకటయ్య, ఇరిగేషన్ ఏఈఈ, చిత్తూరు - ఓంకార్‌రావు, కార్మికశాఖ జిల్లా అధికారి - మధుబాబు, కార్మికశాఖ సహాయ అధికారి, పుంగనూరు - కె.శిరీష, మెడికల్ ఆఫీసర్, లెప్రసీ & ఎయిడ్స్, చిత్తూరు - రవికుమార్, పారామెడికల్ ఆఫీసర్, లెప్రసీ, చిత్తూరు - శిరీష, జిల్లా కోఆర్డినేటర్, ఆర్బీఎస్‌కే - బాబు రెడ్డి, ఎన్‌వైకే అకౌంట్స్ ఆఫీసర్, చిత్తూరు



పి.రవీంద్రనాథ్ రెడ్డి, పీపీ, జిల్లా కోర్టు - హిమబిందు, ఏపీపీ, జిల్లా కోర్టు - శైలజ, ఏపీపీ గ్రేడ్-2, జిల్లా కోర్టు - రాజేంద్రన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ, సదుం - లక్ష్మీతేజ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, చిత్తూరు - లక్ష్మీసుధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, చిత్తూరు - అనిత, పీఆర్ డీఈఈ, చిత్తూరు - వెంకటరమణ, పీఆర్ డీఈఈ, చౌడేపల్లె - పి.గోవర్ధన్‌కృష్ణ, పీఆర్ డీఈఈ, పూతలపట్టు - సుజాత, ఏఈఈ, ఆర్&బీ ఎస్ఈ, చిత్తూరు సర్కిల్



అబ్దుల్ రసూల్, ఆర్&బీ ఎస్ఈ ఆఫీస్ ఏటీవో చిత్తూరు సర్కిల్ - విజయ్‌కుమార్, సెబ్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు అర్బన్ - సుబ్రహ్మణ్యం, ట్రాన్స్‌కో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు - ధరణీధర్, ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్ఐ, చిత్తూరు - ఖాదర్‌బాషా, ఎంపీడీవో, కుప్పం - రవిశంకర్ రెడ్డి, గుడిపాల సీఐ - విష్ణు రఘువీర్, డీఎస్పీ, ఎస్సీ,ఎస్టీ సెల్ - ఎం.రాజగోపాల్‌రెడ్డి, ఎస్డీపీవో, చిత్తూరు - ఎస్.ఇలియాజ్ బాషా, డీఎస్పీ, ఏఆర్, చిత్తూరు - నిత్యబాబు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు



కె.ఉలసయ్య, చిత్తూరు టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ - ఎం.మనోహర్, ఎస్టీ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు - శ్రీనివాసులు, సీఐ, కల్లూరు - రవిశంకర్‌రెడ్డి, చిత్తూరు రూరల్, వెస్ట్ సీఐ - జి.భాస్కర్, ఏఆర్ ఆర్ఐ, చిత్తూరు - సతీష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్, ఫింగర్ ప్రింట్స్, చిత్తూరు - అనిల్ కుమార్, ఎస్ఐ, ఎస్టీ చిత్తూరు - రామ్మోహన్, ఎస్ఐ, కాణిపాకం -మల్లికార్జున, ఎస్ఐ, బంగారుపాళ్యం - ఎం.కె.ప్రవీణ్, ఎస్ఐ, కుప్పం అర్బన్



గురుభరత్, ఎస్ఐ, కమ్యూనికేషన్, చిత్తూరు - బి.సత్యనారాయణ, విద్యాశాఖ సూపరింటెండెంట్ - సుకృత, జూనియర్ అసిస్టెంట్ - వి.ఎస్.మధు, సీనియర్ అసిస్టెంట్ - ఎస్.జయప్రకాష్, ఎంఐఎస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ - బి.చైతన్య, సీనియర్ అసిస్టెంట్ - హేమాద్రిరాజు, డీటీ, కలెక్టరేట్ - శ్రీనివాసమూర్తి, డీటీ, కలెక్టరేట్ - యోగేష్ రెడ్డి, కలెక్టర్ సీసీ - జనార్దన్, కలెక్టరేట్ వైర్‌లెస్ విభాగ అధికారి



ఆర్.ప్రకాష్, ఓఎస్, డీఆర్వోస్ పేషీ - బి.పి.నరసింహన్, ఏఆర్, సహకారశాఖ, పుంగనూరు - ఎన్వీ హరికృష్ణ, సహకారశాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్, ఎస్డీవోపీ - మౌనిక, జూనియర్ అసిస్టెంట్, చిత్తూరు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీస్ - వెంకటేశులు, ఐ&పీఆర్ - కె.రూపేష్, ఐ&పీఆర్ - ఎన్.జగ్జీవన్, ఐ&పీఆర్ - ఎం.గోపాల్‌క్రిష్ణ వర్మ, మేనేజర్, చిత్తూరు కార్పొరేషన్ - వై.లోకేష్, ఏఈ, కార్పొరేషన్ - టి.రవిరెడ్డి, ఆర్వో, కార్పొరేషన్



టి.సౌందర్‌రాజన్, ఏఎస్వో, చిత్తూరు - ఎం.మురుగేష్, సూపరింటెండెంట్, సాంఘిక సంక్షేమశాఖ - శివకిరణ్, ఎస్టీవో, చిత్తూరు - రవికుమార్, ఎస్టీవో, చిత్తూరు - పి.మురళి, ఖజానాశాఖ ఎస్ఏ, కలెక్టరేట్



వ్యవసాయ శకటానికి ప్రథమ బహుమతి అందుకుంటున్న అధికారులు





ద్వితీయ బహుమతి పొందిన వైద్య ఆరోగ్య శాఖ శకటం





తృతీయ బహుమతి పొందిన విద్యాశాఖ శకటం

వ్యవసాయ శకటానికి ప్రథమ బహుమతి

చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 15: జిల్లా ప్రగతి చాటిచెప్పేలా వివిధ ప్రభుత్వ శాఖలు తయారుచేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా గురువారం చిత్తూరులోని పోలీసు పరేడ్ మైదానంలో పోలీసు, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, నగరపాలక సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ), విద్యాశాఖ, గృహనిర్మాణ సంస్థ, పౌరసరఫరాల శాఖలచే శకటాల ప్రదర్శన జరిగింది. వీటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా వ్యవసాయ.. వైద్య ఆరోగ్య శాఖ.. విద్యాశాఖ శకటాలు గెలుచుకున్నాయి. వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ, వైద్యఆరోగ్యశాఖ అధికారిణి ఒ.ప్రభావతి, డీఈవో దేవరాజ్, ఆయా శాఖల ఉద్యోగులకు మంత్రి సత్యకుమార్ జ్ఞాపికలను అందజేశారు.

మెగా చెక్కుల పంపిణీ



డీఆర్డీఏ ద్వారా స్త్రీనిధి కింది బ్యాంకు లింకేజి రూపంలో 9197 మంది లబ్ధిదారులకు రూ.61.25 కోట్ల మెగా చెక్కును మంత్రి సత్యకుమార్ యాదవ్ పంపిణీ చేశారు. మెప్మా సంస్థచే 5376 మంది లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ రూపేణ రూ.673.54 కోట్ల మెగా చెక్‌ను మహిళలకు అందజేశారు. ఉద్యానశాఖ ద్వారా మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ కింద రూ.88 లక్షలతో 257 పవర్ టిల్లర్లు, మినీ ట్రాక్టర్లు, స్ప్రేయర్ల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. డీఆర్డీఏ పీడీ తులసి, ఆయా శాఖల అధికారులు, ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సిద్ధ్యతా స్థూపం వద్ద వేడుకలు

రామకుప్పం, ఆగస్టు 15: రామకుప్పం మండలం బందార్లపల్లెలోని స్వాతంత్ర్య సిద్ధ్యతా స్థూపం వద్ద గురువాఆరం టీడీపీ, బీజేపీ నేతలు స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా గ్రామంలో ఈ స్థూపాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ స్థూపానికి మువన్నెలను అద్ది, గాంధీ విగ్రహానికి పూజలు చేశారు. ఆ తర్వాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఆనందరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మునిరెడ్డి, వెంకటేశ్, బాబు, రఫీ, సలాం తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ల రక్షణకు కఠిన చట్టాలను అమలుచేస్తాం

● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



తిరుపతి(వైద్యం), ఆగస్టు 15: కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో జరిగిన జూనియర్ డాక్టరు హత్యాచారం బాధాకరమని, ఇటువంటి ఘటనలు ఎక్కడా జరగకుండా చర్యలు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.జూనియర్ డాక్టరుపై హత్యాచారానికి నిరసనగా స్విమ్స్‌లోని ఆర్‌డీఎస్ఏ(రెసిడెంట్ డాక్టర్ల స్టూడెంట్ అసోసియేషన్) డాక్టర్లు రెండు రోజులుగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే వారు గురువారం స్విమ్స్ అత్యవసర విభాగం ముందు వైద్యులకు రక్షణ చర్యలు కల్పించాలని నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి స్విమ్స్‌కు చేరుకొని వారితో మాట్లాడారు. డాక్టర్ల రక్షణకు గతంలో తీసుకువచ్చిన చట్టాలను కఠినంగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు.అంతవరకు ఓపికతో ఉండి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డాక్టర్లు వారి విధులను నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్, డీఎంహెచ్‌వో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో మహేష్ కుటుంబం



శ్రీకాళహస్తి, ఆగస్టు 15 : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ప్రముఖ సినీహీరో మహేష్‌బాబు సతీమణి నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితార దర్శించుకున్నారు. అనంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

జాతీయ జెండాతో జలాసనం



పుంగనూరు రూరల్, ఆగస్టు15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పుంగనూరులో సమీపంలోని ఓ బావిలో వినూత్నంగా గురువారం కొందరు జలాసనంతో జాతీయ జెండాలు ప్రదర్శించారు. బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు పి.అయూబ్‌ఖాన్, విశ్రాంత ఉద్యోగులు సుబ్రహ్మణ్యం, రామప్పలు జాతీయ జెండాలను నీటిలో ప్రదర్శించి దేశభక్తిని చాటుకున్నారు.

పలమనేరు సీఐగా నరసింహరాజు

పలమనేరు, ఆగస్టు 15: పలమనేరు సీఐగా పి.నరసింహరాజు నియమితులయ్యారు. ఈయన ఆదోని నుంచి బదిలీపై ఇక్కడికి రానున్నారు. త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా ఇక్కడ పని చేస్తున్న సీఐ వీఆర్‌కు వెళ్లారు.

హత్యాచార బాధితురాలికి సంఘీభావ ర్యాలీ



కుప్పం, ఆగస్టు 15: కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆస్పత్రిలో హత్యారానికి గురైన పీజీ డాక్టర్‌కు సంఘీభావంగా పీఈఎస్ మెడికల్ కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులు గురువారం కుప్పంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక పీఈఎస్ ఆస్పత్రి నుంచి ప్రారంభమైన ర్యాలీ కుప్పం దాకా సాగింది. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు మాట్లాడుతూ డాక్టర్ మృతికి కారకులైన వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఈఎస్ కళాశాల డీన్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్‌ఆర్.కృష్ణారావు పాల్గొన్నారు.

'మాఇళ్లు కూల్చేశారు.. ఆదుకోండి'

చౌడేపల్లె, ఆగస్టు15: నాడు వైసీపీ నాయకులు తమ ఇళ్లు కూల్చేశారని ఆదుకోవాలని బోయకొండ వాసులు పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డిని వేడుకున్నారు. గురువారం ఆయన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బోయకొండకు వచ్చారు. ఈ సందర్భంగా బోయకొండ కింద 40 ఏళ్లుగా జీవిస్తున్న తమ ఇళ్లను , దుకాణాలను అభివృద్ధి పేరుతో కూల్చేశారని వాపోయారు. అప్పటి మంత్రి పెద్దిరెడ్డి దుకాణాల స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టిస్తానని ఇవ్వలేదన్నారు. స్పందించిన ఆయన ఆలయ ఈవో ఏకాంబరంతో మాట్లాడారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.

30 పడకల ఆస్పత్రి మంజూరు చేయండి

పెద్దపంజాణి, ఆగస్టు 15: మండలంలోని శంకర్రాయలపేటకు 30 పడకల వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని బీజేపీ పలమనేరు నియోజకవర్గ కో-కన్వీనర్ ఉమాపతి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి అనగాని సత్యకుమార్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. గురువారం చిత్తూరుకు విచ్చేసిన ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనవెంట బీజేపీ నాయకులు విజయ్, ప్రభాకర్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

శాంతిపురం, ఆగస్టు 15 : క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మఠం గ్రామ సమీపంలోని మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథనాయుడు సహ కారంతో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటును రాజు రాజేంద్ర, రవి ఇతర యువ నేతలు నిర్వహించారు. టీడీపీ నాయకులు జయారెడ్డి, నారాయణస్వామి, ఉయ్యాల జయ రామిరెడ్డి, రాజేంద్ర, సుబ్రమణ్యం, రవి, శివ, శ్యామల, అనుసూయ, సుగుణమ్మ పాలొన్నారు.

వాడవాడలా స్వాతంత్ర్య సంబరాలు



రామకుప్పం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మండల సచివాలయం ఎదుట ఎంపీపీ సుబ్రహ్మణ్యం, టీడీపీ కార్యాలయం ఎదుట పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, రెస్కో కార్యాలయం వద్ద ఎస్వో సుధాకర్, బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో ఎస్ఎంసీ ఛైర్మన్లు శ్రీరాములు, కేశవరెడ్డి, మండల విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈఓ నారాయణ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహసీల్దారు బాబు, ఎంపీడీఓ ఈశ్వరన్న, టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణాచారి పాల్గొన్నారు.

శాంతిపురం: శాంతిపురం మండలంలోని పాఠశాలల్లో ఆయా పాఠశాల కమిటీ ఛైర్మన్ జెండాను ఎగరవేశారు. మండల సచివాలయం ఎదుట మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు జెండా ఎగరవేశారు. ఎస్ఐ నరేష్, సచివాలయ కార్యాలయంలో సర్పంచ్‌లు జెండా ఎగరవేశారు. శివరామపురం గ్రామానికి చెందిన మురుగేష్ కుప్పం బధిర పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేశారు. ఎంపీడీవో మైథిలి, తహసీల్దార్ శివయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జెండా ఎగరవేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

బైరెడ్డిపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయం, వెలుగు, ఎమ్మార్సీ, ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్యవేడుకల్లో ఎంపీపీ రెడ్డెప్ప పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో రాజేంద్రబాలాజీ, ఎంఈవో సుబ్రమణ్యం, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. రెవిన్యూ కార్యాలయం, మహతి క్షేత్రంవద్ద తహసీల్దార్ మాధవరాజు జెండాను ఎగరవేశారు. తీర్థం జడ్పీఉన్నత పాఠశాలలో యువభారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు పంపిణీచేశారు.



స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీపీ రెడ్డెప్ప

పెద్దపంజాణి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డెప్ప, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ప్రవీణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ చంద్రబాబు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం క్రిష్ణప్ప, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ వెంకట్రమణలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



వి.కోట: వి.కోటలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పీ.ఎస్ లక్ష్మీ, మండల కార్యాలయంలో ఎంపీపీ యువరాజ్, సర్కిల్ కార్యలయంలో సీఐ సోమశేఖర్‌రెడ్డి, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పార్వతి, ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంలు జాతీయ జెండాను ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సత్కరించారు. కార్మికులకు వేతనాలు పెంచుతూ సర్పంచ్ తీర్మానించారు.



జెండాకు వందనం చేస్తున్న సర్పంచ్ లక్ష్మి

ఉత్తమ సేవలకు పురస్కారం



వి.కోట, ఆగస్టు 15: వి.కోట మేజర్ గ్రామ పంచాయతీలో అందించిన అత్యుత్తమ సేవలకు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఈవోగా యాదవపతి పురస్కారాన్ని అందుకున్నారు. చిత్తూరులో ఎంపీ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే జగన్‌మోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా అవార్డును, జ్ఞాపికను అందుకున్నారు.

పలమనేరు
కుప్పం/పుంగనూరు

గుడుపల్లె తహసీల్దార్‌గా సీతారామ్



గుడుపల్లె, ఆగస్టు 15: మండల తహసీల్దార్‌గా సీతారామ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కుప్పం ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరి స్తానని ఆయన తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు తహసీల్దార్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

కానిస్టేబుల్ ప్రసాద్‌కు ఉత్తమ పురస్కారం



గుడుపల్లె, ఆగస్టు 15: గుడుపల్లె పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎ.ప్రసాద్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. చిత్తూరులో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎస్పీ మణికంట చేతుల మీదుగా పురస్కారం స్వీకరించారు.

రోడ్డు దురాక్రమణపై సర్వే

చౌడేపల్లె, ఆగస్టు15: స్థానిక బస్టాండ్ రోడ్డు ఆక్రమణలపై తహసీల్దార్ హనుమంత్‌నాయత్ ఆధ్వర్యంలో గురువారం సర్వే చేపట్టారు. చౌడేపల్లెకు చెందిన చెన్నరాజశెట్టి రోడ్ల దురాక్రమణలు తొలగించాలని లోకాయుక్తలో కేసు వేయడంతో సర్వేలు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక పాత పోలీస్‌స్టేషన్ నుంచి చౌడేశ్వరీదేవి ఆలయం వరకు సర్వేనంబర్ 210లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమణలపై సర్వే చేపట్టి త్వరలో తొలగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ గుణ, వీఆర్వో నాగేంద్రరెడ్డి, సచివాలయ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లె రెవెన్యూ సిబ్బందికి అవార్డులు



చౌడేపల్లె, ఆగస్టు15: పలువురు రెవెన్యూ సిబ్బంది పలమనేరు ఆర్డీవో మనోజ్‌కుమార్‌రెడ్డి నుంచి అవార్డులు అందుకున్నారు. గురువారం డీటీ మాధవి, వీఆర్వోలు రాజన్న, బాలాజి, దేవకుమార్, వీఆర్ఏ సుమంత్, భాస్కర్, వెల్ఫేర్ సెక్రటరీ మోహన్‌కృష్ణ, అనిషాలు పలమనేరు ఆర్డీవో కార్యాలయంలో అవార్డులు అందుకున్నారు.

పుంగనూరు రూరల్ సీఐగా రాంభూపాల్

చౌడేపల్లె, ఆగస్టు15: పుంగనూరు రూరల్ సీఐగా రాంభూపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కడప నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటాం



నిరసన తెలుపుతున్న మాలమహానాడు నాయకులు

చౌడేపల్లె, ఆగస్టు15: ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని మాల మహానాడు సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం వారు స్థానిక బస్టాండులో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు న్యాయ మూర్తి చంద్ర చూడ్ ఆధ్వర్యంలో ఇచ్చిన వర్గీకరణ తీర్పు పీఎం మోదీ ప్రభావంతో ఇచ్చిన ట్లు ఉందన్నారు. అనంతరం వర్గీకరణకు వ్యతిరేకంగా నల్లా బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మణి, సురేష్, ఈశ్వర్, విజయకుమార్, రెడ్డిప్రసాద్ పాల్గొన్నారు.

సదుం రెవెన్యూ సిబ్బందికి ప్రశంసా పత్రాలు



సదుం, ఆగస్టు 15: విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించిన పలువురు రెవెన్యూ సిబ్బంది పలమనేరు ఆర్డీవో మనోజ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రాలు అందుకున్నారు. డిప్యూటీ తహసీల్దారు కుమార్, ఆర్ఐ ఫణికుమార్, వీఆర్వోలు పురుషోత్తం, బాబాజీ, సర్వేయర్ గని, కంప్యూటర్ ఆపరేటర్ వీరభద్ర, గ్రామ సహాయకులు హరికుమార్ ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఊరూ ఊడా జెండా వందనం

సదుం, ఆగస్టు 15: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. తహసీల్దారు హుస్సేన్, ఈవోపీఆర్‌ఆర్‌డీ వరప్రసాద్, ఎస్ఐ షేక్ షావల్లి, సదుం సర్పంచ్ ఉషారాణి, ప్రభుత్వ వైద్యాధికారి పుష్పకుమారి తదితరులు వారి వారి కార్యాలయ ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్థానిక వినాయక్ స్కూల్ విద్యార్థులు మువ్వన్నెల జెండాలు చేతపట్టి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

ఆకాశం నిండా.. మువ్వన్నెల జెండా





జాతీయ పతాకం ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కంచర్ల, మల్లానూరులో పారిశుధ్య కార్మికులకు సన్మానం

కుప్పం/కుప్పం రూరల్, ఆగస్టు 15: మువ్వ న్నెల జాతీయ పతాకం ఆకాశం నిండా రెపరెప లాడింది. వాడవాడలా గురువారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మున్సిపల్ కార్యాలయం, జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల, రెస్కో కార్యాలయం, ప్రభు త్వ ఆసుపత్రి తదితర ప్రాంతాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గాంధీజీ, నేతాజీ, పొట్టి శ్రీరాములు, అంబేడ్కర్, నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. పీఈఎస్ వైద్యశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్‌ఆర్.కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో బీసీఎన్ విద్యా సంస్థల ఛైర్మన్ బీసీ.నాగ రాజు, కళాశాల వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్‌లు జెండా ఎగురవేశారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ మున్సిపల్ కార్యాలయంతోపాటు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల్లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయం లో తహసీల్దారు చిట్టిబాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఖాదర్ బాషాలు త్రివర్ణ పతాకం ఎగురవేసి వందనం చేశారు. కుప్పం మండలం మల్లానూరులో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ మండల అధ్యక్షుడు మల్లానూరు ప్రేమ్‌కుమార్ పారిశుధ్య కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాంబశివం, పంచాయతీ కార్యదర్శి రమ్యలత, టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి దామోదర్, నాయకులు రమేశ్, వెంకటాచలపతి, రాజ్‌కుమార్, ప్రకాశ్, విభూషణ్, చిన్నదొర్రై, కిశోర్, గణేశ్, శాంతమూర్తి, సుధాకర్ దితరులు పాల్గొన్నారు. అలాగే వసనాడు జడ్పీ హైస్కూల్లో 10వ తరగతిలో 580 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన విద్యార్థిని పవిత్ర, అదేవిధంగా హైజంప్‌లో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని అర్చనలను టీడీపీ మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ సన్మానించారు. చెరో రూ.5 వేలు నగదు బహుమతిని అందజేశారు. మటార్లపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెన్ను, పెన్సిల్, స్కేల్స్‌ను బహుమతులుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఎస్ఎంసీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, నియోజకవర్గ మొదలియార్ యువత అధ్యక్షుడు బాలాజీ పాల్గొన్నారు.

కఠిన చట్టాలు అవసరం



పుంగనూరు, ఆగస్టు 15: దేశంలోని పేదలు, అన్నివర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు దక్కాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ తెలిపారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన స్వగృహంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సీఆర్పీఎఫ్ గౌరవవందనం స్వీకరించారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

గుడుపల్లె, ఆగస్టు 15: మండలంలోని గుండ్లసాగరం ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులకు గుడుపల్లె మండల జనసేన పార్టీ అధ్యక్షులు అమీర్ విద్యాసామగ్రిని వితరణ చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సర్పంచ్ నాగరాజు, ఉదయ్‌కుమార్, మునీర్, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రావణి, పాల్గొన్నారు.

ఉప్పొంగిన దేశభక్తి







జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి శిరీష్, రక్తదానం చేస్తున్న యువత, మాట్లాడుతున్న విశ్రాంత డీఎస్పీ సుకుమార్‌బాబు

పుంగనూరు, ఆగస్టు 15: పుంగనూరు, పరిసర ప్రాంతాల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడవాడల్లో మువెన్నల జెండాలు రెపరెపలాడాయి. పుంగనూరు కోర్టు ఆవరణలో న్యాయమూర్తి శిరీష్ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ అలీంబాషా, మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహ సీల్దార్ జే.రాము, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ కార్యాలయంలో కార్యదర్శి పి. గోపి, ఎస్ఈబీ స్టేషన్ వద్ద సీఐ రాజేశ్వరి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సుబ్బారెడ్డి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో రాజేశ్వరి, జూనియర్ బాలికల కాలేజీ వద్ద ప్రిన్సిపాల్ కమలాకర్, శుభారాం డిగ్రీ కాలేజీవద్ద ప్రిన్సిపాల్ రాజశేఖర్, జూనియర్ బాలుర కళాశాల వద్ద ప్రిన్సిపాల్ దయానందరాజు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెడికల్ ఆఫీసర్ మధుసూదనాచారి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వద్ద సబ్ రిజిస్ట్రార్ బాలాజీ, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు డీఈఈ వెంకటేశ్వర్లు, ఎంఈవో కార్యాలయం ముందు ఎంఈవోలు చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డెన్నశెట్టి, రాయలసీమ చిల్డ్రన్ అకాడమి పాఠశాల వద్ద పాఠశాల డైరెక్టర్ చంద్రమోహన్ రెడ్డి, శ్రీకృష్ణారెడ్డి చైతన్యపాఠశాల వద్ద ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ఎస్‌డీపీఐ నాయకులు జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఇందిరా సర్కిల్లో మహ్మద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200మంది యువకులు రక్తదానం చేశారు. స్థానిక విశ్రాంత ఉద్యోగ భవన్ వద్ద సంఘం అధ్యక్షుడు చెంగారెడ్డి, మున్సిపల్ బస్టాండ్‌లో ఆటోడ్రైవర్లు సంబరాలు చేసు కున్నారు. రాంపల్లి డయాలసిస్ కేంద్రం వద్ద లయన్స్‌క్లబ్ జిల్లా అంబాసిడర్ డాక్టర్ శివ, హైస్కూల్ వీధిలో విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. పూజగానిపల్లె, మోదుగులపల్లెలో పాఠశాలల్లో పాఠశాల ఉపాధ్యాయులతో కలసి జనసేన నాయకులు విరూపాక్షి, హరినాయక్, శ్రీనివాసులు విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, బీజేపీ నాయకులు నరసింహులు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

ఎందరో మహనీయుల త్యాగఫలం స్వాతంత్ర్యం





జెండాను అవిష్కరిస్తున్న చల్లా రామచంద్రారెడ్డి, మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే అమర్

రొంపిచెర్ల, ఆగస్టు15: ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా రామ చంద్రారెడ్డి కొనియాడారు. మండలంలోని బొమ్మయ్యగారి పల్లె పంచాయతీలో ఆయన జాతీయజెండా ఎగుర వేశారు. అలాగే మండలంలోని పలుప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లో అధికారులు జెండా ఎగుర వేశారు. ఎంపీడీవో రెడ్డెప్పఆచారి, డీటీ లోకేష్, ఎంఈవో శ్రీనివాసులు, ఈవోఆర్‌డీ నాగరాజ, పంచాయతీ కార్యదర్శులు శివకేశవ్, హరిబాబు, శివకుమార్ పాల్గొన్నారు.

చౌడేపల్లె: బోయకొండలో చల్లా రామ చంద్రారెడ్డి జాతీయ జండాను ఎగురవేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలు, అమ్మవారి ఫొటోను ఆలయ ఈవో ఏకాంబరం అందించారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు లక్ష్మీపతిరాజు, ప్రదీప్‌రాజు, శ్రీనివాసులు నాయుడు, ఊయ్యాల రమణ ఉన్నారు ● స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ హనుమంత్‌నాయక్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణవేణి, పోలీస్ స్టేషన్‌వద్ద పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో కేశవరెడ్డి, అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండాను ఎగురవేశారు.

పలమనేరు: పలమనేరులోని మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక బాపూజీ ఉద్యానవనంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఛైర్‌పర్సన్ చాముండేశ్వరి పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హేమకుమార్,

మహనీయుల త్యాగం మరువలేనిది



జాతీయ జండాకు వందనం చేస్తున్న వీసీ

గుడుపల్లె, ఆగస్టు 15: ఎందరో మహనీయుల త్యాగఫలము ఇప్పుడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని ద్రావిడ విశ్వ విద్యాలయ ఇన్‌చార్జి వీసీ ఆచార్య దొరస్వామి పేర్కొన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దిన వేడుకలు ద్రావిడలో ఘనంగా నిర్వహించారు. వీసీ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్ కుమార్ అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల పాల్గొన్నారు. ఎంపీడీవో తాజ్ మస్రూర్, తహసీల్దారు సీతారామ్‌లు, ఏపీ మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ భువనేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణమ నాయుడు, జనసేన పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు అమీర్, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

ఎర్రగడ్డల టెంపో బోల్తా

సోమల, ఆగస్టు 15: ఎర్రగడ్డలతో వస్తున్న టెంపో అదుపు తప్పి బోల్తా పడింది. గురువారం ఉదయం బెంగళూరు నుంచి ఎర్రగడ్డలతో వ్యాపారస్తుడు అష్రఫ్ టెంపోలో కల్లూరుకు వెళుతుండగా కరకమంద మలుపులో వాహనం అదుపు తప్పి రోడ్డు పైనే బోల్తా పడింది. డ్రైవర్ శ్రీనాథ్‌కు, అష్రఫ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వారిని రక్షించారు.

మాజీ సైనికులకు సన్మానం



నంజంపేట హైస్కూల్‌లో మాజీ సైనికులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు

సోమల, ఆగస్టు 15: సోమల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బెన్నిరాజ్, ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ ప్రభాకర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివ శంకర, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గంగాధరం నాయుడు, బీజేపీ ఇన్‌చార్జి గన్నామదన్ మోహన్‌బాబు, భవన కమిటీ అధ్యక్షుడు కొల్లా కోటీశ్వరరావు,పి. శివశంకర్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శివరత్నమ్మ, శ్రీనివాస డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జనార్ధన్ నాయుడు, సోమల సబ్‌స్టేషన్‌లో ఏఈ మహేంద్రరెడ్డి, ఆవులపల్లె సబ్‌స్టేషన్‌లో నవీన్ రాయల్, ప్రభుత్వ బడుల్లో కమిటీ ఛైర్మన్లు పతాక ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, జనసేన అధ్యక్షుడు నాగభూషణం, మాజీ వైస్ఎంపీపీ ఉమాపతి నాయుడు, సుబ్బరాయుడు, జనార్ధన్, శివశంకర్, ఈశ్వర్ యాదవ్, సతీశ్ పాల్గొన్నారు. ● నంజంపేట హైస్కూల్‌లో మాజీ ఎంపీటీసీ రమేశ్ నాయుడు, ఎంపీటీసీ జిన్నా, అష్రఫ్ అలీ మాజీ సైనికులను సన్మానించారు.

దేశ సేవకులను స్మరించుకుందాం



ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం

కల్లూరు, ఆగస్టు 15: స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకుందామని జడ్పీటీసీ సభ్యులు మురళీధర్, తహసీల్దార్ జయసింహ, ఈఓపీఆర్డీ రాజశేఖర్‌బాబు, ఏపీఓ షౌకత్‌ఆలీ, ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, డాక్టర్ జానకీరావు తెలిపారు. పులిచెర్ల మండలంలోని ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, విండో కార్యాలయం, కల్లూరు పోలీస్టేషన్, ఐసీడీఎస్ కార్యాలయం, బీసీ సంక్షేమ వసతిగృహాలు, ప్రభుత్వ ఆస్పత్రులు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జనవిజ్ఞానం ఆన్‌లైన్ పత్రిక ప్రారంభం

పలమనేరు, ఆగస్టు 15: మూఢ విశ్వాసాలను పోగొట్టడమే జనవిజ్ఞానం మాసపత్రిక లక్ష్యమని రచయిత పలమనేరు బాలాజీ అన్నారు. గురువారం పలమనేరులోని రచయితల సంఘం కార్యాలయంలో కవి పలమనేరు బాలాజీ ఆన్‌లైన్ పత్రికను ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక వారు ఈ ఆన్‌లైన్ మాసపత్రికను ప్రారంభించారన్నారు.

కుప్పంలో డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు: ఎమ్మెల్సీ కంచర్ల



హరిజనకోటలో రైతుల సమావేశంలో మాట్లాడుతున్న కంచర్ల

రామకుప్పం, ఆగస్టు 15: రామకుప్పం, శాంతిపురం మండలాల నడుమ కార్గో ఎయిర్‌స్ట్రిప్ ఏర్పాటు చేయాలని గతంలో సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని, ప్రస్తుతం దాని స్థానంలో డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు నిర్మించాలని నిర్ణయించారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. గురువారం రామకుప్పం మండలం హరిజనకోట గ్రామ సమీపంలో ఉపాధి హామీ పథకం ద్వారా అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా ముక్కరప్ప కుంట పునర్నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో 1100 ఎకరాల్లో నిర్మించబోయే ఎయిర్‌పోర్టు ద్వారా రైతులు తమ వ్యవసాయోత్పత్తులను ఎగుమతులు చేసుకోవడమే కాకుండా ప్రజలు కూడా ప్రయాణించే అవకాశం ఉంటుందన్నారు. త్వరలోనే కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఎయిర్‌పోర్టు భూములను పరిశీలిస్తారని తెలిపారు. ఉపాధి హామీ పథకంతో బాటూ ఇతర పథకాల ద్వారా చేపట్టే ప్రతి పనీ గ్రామస్తులకు ప్రయోజనం కలిగించేలా ఉండాలన్నారు. ఉద్యోగాల విషయంలో నియోజకవర్గ యువత ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 2000 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న సెజ్ ద్వారా స్థానికులందరికీ ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. రూ.20కోట్లతో నియోజకవర్గంలో ఉపాధి పనులు చేపడుతున్నామన్నారు. రూ.105కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామన్నారు. రూ.85కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. రూ.135కోట్లతో రహదారుల విస్తరణ, రోడ్ల నిర్వహణ పనులు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పట్రనారాయణాచారి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ, తెలుగు యువత మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం, నేతలు రామ్మూర్తి, నాగభూషణం, నందారెడ్డి, రామకృష్ణప్ప మహ్మద్‌రఫీ, గంట్లరెడ్డి, కోదండరెడ్డి, వెంకటరమణ, కేశవరెడ్డి, టీవీరవి, చంద్రశేఖర్‌రెడ్డి, బాలరాజు, సుబ్రీ, మంజునాథ్, ఆదిల్, అల్లీశీన, సురేష్, బ్రహ్మానందం, శంకరప్ప, వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు
జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

త్యాగమూర్తులను స్మరించుకోవాలి


రెజ్లింగ్‌లో పతకాలు సాధించిన విద్యార్థులతో ఎమ్మెల్యే మురళీ మోహన్

యాదమరి, ఆగస్టు 15: ఎందరో త్యాగమూర్తుల పోరాటాల ఫలితంగానే నేడు మనమంతా స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకుముందు గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి, నివాళలర్పించారు. అనంతరం జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన యాదమరికి చెందిన యువశ్రీ, పూజ, దీపలను అభినందించారు. జనసేన యాదమరి మండలాధ్యక్షుడు కుమార్ జన్మదిన వేడుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు మురార్జీ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ రబీ, నాయకులు త్యాగరాజులు, చిట్టినాయుడు, మురుగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద డాక్టర్ సురేఖ, సీహెచ్‌వో లక్ష్మీనారాయణలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీపతి, సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పం: కార్వేటినగరం మండలంలో పాఠశాలలు, కార్యాలయాల్లో జెండాలను ఎగుర వేసి, గౌరవ వందనం చేశారు. గ్రామ సచివాలయాల వద్ద పారిశుధ్య కార్మికులను సత్కరించారు. వెదురుకుప్పం మండలంలో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర చేశారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు.

ఐరాల : ఐరాల ఎంపీడీవో కార్యాలయంలో నాంపల్లె సర్పంచ్ స్వర్ణ జాతీయ జెండాను ఎరుగుర వేశారు. స్వీట్లు పంచారు. పొలకల పాఠశాలలో టీడీపీ నాయకుడు బత్తపల్లె సురేంద్రనాయుడు విద్యా సామగ్రి వితరణ చేశారు. టీడీపీ మండలాధ్యక్షుడు గిరిధర్‌బాబు, మాజీ జడ్పీటీసీ లత పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల బాటలో నడుద్దాం



బాలికలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్
నగరి కోర్టులో జాతీయ పతాకం ఎగురవేస్తున్న న్యాయమూర్తి జానకి

నగరి, ఆగస్టు 15: నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల బాటలో నడవాలని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కోరారు. నగరి బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గౌరవవందనం చేశారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని పేర్కొన్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. పెల్లకూరు చాగణం లలితమ్మ, భాస్కరరావు మెమోరియల్ ట్రస్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరికీ సరైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం నగరి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను కెనెరా బ్యాంకు సౌజన్యంతో అందజేశారు. అంతకుముందు ఆయన సత్రవాడ గంగజాతరలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు.

యువకుల రక్తదానం

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలిండియాతౌహిద్, జమాత్, చిత్తూరు ప్రభుత్వ వైద్యశాల వారు కలిసి రక్తదాన శిబిరం నిర్వహించారు. నగరి బస్టాండు ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరంలో 51 మంది యువకులు రక్తదానం చేశారు.

ముప్వన్నెల జెండా రెపరెపలు

నగరి మున్సిపాలిటీ, మండల పరిధిలోని కార్యాలయాల్లో ముప్వన్నెల జెండా రెపరెపలాడింది. కోర్టులో న్యాయమూర్తి సి.జానకి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నరసింహమూర్తి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకటరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నీలమేఘం, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భార్గవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పెరుమాల్‌గుడి వీధిలోని బాలికల పాఠశాలలో జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఆటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. మక్కా మసీదులో ముస్లింలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు.

విజయపురం : మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ మంజుబాలాజీ, తహసీల్దార్ కార్యాయంలో తహసీల్దార్ కిరణ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జయప్ప, పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్లు, పంచాయతీ కేంద్రాలలో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం సమర్పించారు.

నింద్ర : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దీప, ఎంపీడీవో అరుణ, ఎంఈవో కార్యాలయంలో ఏంఈవోలు శ్రీధర్‌రాజు, వసుమతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషగిరిరావ్, సీఐ కార్యాలయంలో సీఐ సుబ్బరామిరెడ్డి, వ్యవసాయ కార్యాయలంలో ఏవో తులసి, గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పార్టీ అభివృద్ధి కోసం పనిచేయండి


థామస్, చిట్టిబాబును సన్మానిస్తున్న నేతలు

పాలసముద్రం, ఆగస్టు 15: గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ కోరారు. మండలంలోని ఆముదాల గ్రామంలో గురువారం ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆయన అక్కడి టీడీపీ నాయకులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే థామస్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడులను నాయకులు సన్మానించారు. వాసు నాయుడు, అరుణ్‌నాథన్, శేఖర్ రాజు, రవి నాయుడు, వెంకటేశులు నాయుడు, సుధాకర్ నాయుడు, సాంబశివన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

చిత్తూరు కల్చరల్, ఆగస్టు 15: నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో డీఈవో దేవరాజులు నేతృత్వంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. 'జనజాగృతి నవభారతం', వందేమాతరం-మాతుజే సలాం గీతం, అర్ధరాతిరి రెక్కలు వచ్చి, ఘర్ ఘర్ తిరంగా నమస్తే ఇండియా, పుణ్యభూమి నాదేశం నృత్యాలతో విద్యార్థులు అలరించారు. తేరా నామ్ హై సాజా, పవిత్ర ధాత్రి భారతాంబ, జయతు జయతు భారతం, పాడుదుమా స్వేచ్ఛాగీతం నృత్యాలు ఆకట్టుకున్నాయి. మంత్రి సత్యప్రసాద్, అతిథులు విద్యార్థులను అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు.



ఆర్వో ప్లాంట్ ప్రారంభం



తవణంపల్లె, ఆగస్టు 15: మండలంలోని జి.వడ్డిపల్లెలో ప్రముఖ పారిశ్రామికవేత్త, అర్ధగిరి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పైమాఘం సుగుణాకర్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను గురువారం ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా దాతల సహకారంతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. స్థానిక సర్పంచ్ రవిచంద్రారెడ్డి, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకల్లో రామచంద్రనాయుడు



తవణంపల్లె : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, దిగువమాఘంలోని అమరరాజ విద్యాలయంలో అమరరాజ అధినేత గల్లా రామచంద్ర నాయుడు, కాణిపాకం క్రాస్ వద్ద గల వినాయక విద్యామందిరం పాఠశాలలో కరస్పాండెంట్ గణపతినాయుడు, మండలంలోని అన్ని పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఆలయాల్లో వరలక్ష్మీ వత్రం ఏర్పాట్లు

చిత్తూరు కల్చరల్, ఆగస్టు 15: శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా నగరంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. పూజలకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. నగరవాసుల కూడా మామిడి ఆకులు, అరటి పిలకలు, పూలు, పండ్లు, కొత్త బట్టలు తదితర సరంజామా కొనుగోలు చేశారు. కొనుగోలుదారులతో బజార్లన్నీ నిండిపోయాయి.

నోటు పుస్తకాల పంపిణీ



పూతలపట్టు, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన తెలుగు యువత నేతలు స్థానిక ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు రూ.10 వేలు విలువ చేసే నోటు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులను పంపిణీ చేశారు. తెలుగు యువత నియోజకవర్గ అధికార ప్రతినిధి మంజునాథ్, శ్రీధర్, హరీష్, లీలాప్రదీప్, గిరి, మోహన్, నరేష్, కమలాకర్, జీవరత్నం పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

నిరుపేదల కడుపు నింపడమే లక్ష్యం



గుడిపాల, ఆగస్టు 15: నిరుపేదల కడుపు నింపడమే టీడీపీ లక్ష్యమని మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, జీజేఎం ట్రస్టు నిర్వాహకుడు చెన్నకేశవులునాయుడు. మాజీ జడ్పీటీసీ బాలాజీనాయుడు అన్నారు. గురువారం గొల్లపల్లెకు చెందిన రజిత తల్లి వర్ధంతిని పురస్కరించుకుని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ప్రతాప్‌నాయుడు, మధుసూదన్ నాయుడు, ఐజాక్, మురళీ నాయుడు, రవి నాయుడు పాల్గొన్నారు.

వీల్‌చైర్ వితరణ




వెదురుకుప్పం, ఆగస్టు 15: వెదురుకుప్పం మండలం కాపుమొండివెంగనపల్లెకు చెందిన పెద్దబ్బరెడ్డికి గురువారం జనసేన పార్టీ తరఫున వీల్‌చైర్ అందించారు. ఏడాది క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం కారణంగా మంచానికి పరిమితమైన ఆయనకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యుగంధర్ వీల్‌చైర్ అందజేశారు. పార్టీ నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ యతీశ్వర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పురుషోత్తం, యువజన విభాగం మండలాధ్యక్షుడు కావలి సతీష్, నాయకులు బెనర్జీ, రాఘవ, రాజేష్, అన్నామలై పాల్గొన్నారు.

కొండమల్లీశ్వరుడి సేవలో ప్రవాసాంధ్రులు



వెదురుకుప్పం, ఆగస్టు 15: డీఆర్ఎన్‌కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రం జ్ఞానప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వరస్వామిని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రవాసాంధ్రులు కృష్ణారెడ్డి దంపతులు గురువారం దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయ ఆవరణలో వరలక్ష్మీ వ్రతం ఉంటుందని, మహిళలు హాజరుకావాలని ఆలయ కార్యనిర్వాహకులు కోరారు.


మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బాబుప్రసాద్‌రెడ్డి


వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ సుమిత్ కుమార్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న కార్వేటినగరం వెటర్నరీ ఆస్పత్రి సర్జన్ డాక్టర్ హేమకుమార్, కార్వేటినగరం ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మీపతి, ఐరాల మండల ఉద్యానవన శాఖ అధికారి రామచైతన్య, నింద్ర మండలం నెట్టేరి గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల టీచర్ రామమ్మ, పాలసముద్రం ఏపీవో మార్గరెట్, హౌసింగ్ ఏఈ దాము, వీఆర్వో ప్రవీణ్, చిత్తూరు ఉప రవాణా శాఖ కార్యాలయ ఎంవీఐ రాజేశ్వరరావు

చిత్తూరులో ముప్వన్నెల జెండా రెపరెపలు


మిఠాయిలు పంచుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్


జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ మణికంఠ


శాంతికపోతాలు ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గురజాల


జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న డీజే


జెండా వందనం చేస్తున్న డీఎంహెచ్‌వో ప్రభావతిదేవి


జాతీయ పతాకం ఎగురవేస్తున్న ముస్లింలు


మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

చిత్తూరు కలెక్టరేట్/కల్చరల్, ఆగస్టు 15: చిత్తూరు నగరంలో గురువారం పలుచోట్ల స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ సుమిత్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కలెక్టరేట్‌లోనూ ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరం ఘట్టాలను వివరిస్తూ యువత దేశ రక్షణకు, సార్వభౌమత్వానికి, సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉండాలని కోరారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో సీఈవో మనోహర్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ ఎం.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చర్చివీధిలోని జిల్లా దేవాదాయశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనరు ప్రసన్నలక్ష్మి జాతీయ పతాకం ఎగురవేసి, వందనం చేశారు. బజారువీధి పెద్దమసీదులో ముస్లింలు జెండా వందనం చేశారు. చర్చివీధి నగర చర్చిలో క్రైస్తవులు జాతీయ పతాకం ఎగురవేశారు. రాములగుడి వీధి జైన్ ప్రార్థనా మందిరంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. సిటీ ఫర్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూ కలెక్టరేట్ నుంచి గాంధీ విగ్రహం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రంగాచారి వీధి 100 సంవత్సరాల సాంస్కృతిక వికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో చిత్తూరు మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరచౌదరి పాల్గొన్నారు.

త్యాగమూర్తుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

చిత్తూరు, ఆగస్టు 15: ఎందరో త్యాగమూర్తుల త్యాగాల వల్ల దేశంలో స్వేచ్ఛగా బతకగలుగుతున్నామని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన మేయర్ అముదతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. చుట్టుపక్కల దేశాల్లో క్లిష్ట పరిస్థితులు ఉన్నాయని, ఆ స్థితి రాకుండా యువత శాంతి, సామరస్యతతో బతకాలని సూచించారు. అనంతరం ఆయన 490 మంది పారిశుధ్య కార్మికులకు యూనిఫాం అందజేశారు. గాంధీ విగ్రహ కూడలిలో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను ఆవిష్కరించి బెలూన్లను, శాంతి కపోతాలను ఎగురవేశారు. కమిషనర్ అరుణ, సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్‌వో అనిల్‌కుమార్, మేనేజర్ వర్మ పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో....

చిత్తూరు లీగల్ : జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. న్యాయమూర్తులు, న్యాయవాదుల సంఘం నేతలు జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవవందనం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ క్యాంపు ఆఫీస్‌లో జెండావిష్కరణ

చిత్తూరు, ఆగస్టు 15: ఎస్పీ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎస్పీ మణికంఠ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పి, స్వీట్లు పంచిపెట్టారు. ఎస్పీ సతీమణి హర్షిత పాల్గొని ఎన్‌సీసీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంచిపెట్టారు. ఆర్ఐ భాస్కర్ పాల్గొన్నారు.

చిత్తూరు రూరల్ : గాంధీ రోడ్డులోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఈఈ మునిచంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. పీవీకేఎన్ కళాశాల ఆవరణలోని పీవీకేఎన్ వాకర్స్ అసోసియేషన్ యోగా భవనంలో అసోసియేషన్ అధ్యక్షుడు వీకే విశ్వనాథ్ జాతీయ జండాను ఎగురవేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్‌వో ప్రభావతిదేవి జెండా ఎగురవేశారు. పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండా ఎగురవేశారు.

టీడీపీ కార్యాలయంలో..

చిత్తూరు సిటీ : టీడీపీ జిల్లా కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. పార్టీ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సీఆర్ రాజన్ మాట్లాడుతూ ఎందరో మహనుభావుల త్యాగఫలంతో స్వతంత్రంగా జీవిస్తున్నామని, అలాంటి వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని చెప్పారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వైవీ రాజేశ్వరి, మాజీ మేయర్ కటారి హేమలత, నేతలు చంద్రప్రకాష్, మోహన్‌రాజ్, ఫైరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

గుడిపాల : సింగిల్‌విండో కార్యాలయంలో సీఈవో సెల్వం, ఎంపీడీవో కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ బాలాజీనాయుడు, టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, వెలుగు ఆఫీస్‌లో ఏపీఎం సుధారాణిలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నరహరిపేట జడ్పీ హైస్కూల్‌లో నృత్య ప్రదర్శన చేశారు. తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, నరహరిపేట విద్యా కమిటీ చైర్మన్ ఢిల్లీబాయి, జీజేఎం ట్రస్టు నిర్వాహకుడు చెన్నకేశవులు నాయుడు, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఎందరో ప్రాణత్యాగ ఫలితమే స్వాతంత్ర్యం


నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే థామస్ - ఎస్ఆర్‌పురం టీడీపీ కార్యాలయంలో జయశంకర్ నాయుడు, పెనుమూరు విద్యుత్ కార్యాలయంలో ఏఈ తులసీ ప్రసాద్ జెండా ఆవిష్కరణ

గంగాధరనెల్లూరు, ఆగస్టు 15: ఎందరో మహనుభావుల ప్రాణత్యాగ ఫలితమే ఇప్పుడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. గంగాధరనెల్లూరు మండలం వీరకనెల్లూరు గ్రామానికి ఆనుకుని ఉన్న వీరక్కరాణికి చెందిన కోటపై ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు నారాయణ రెడ్డి కుమారుడు వెటర్నరీ డాక్టర్ విశ్వనాథరెడ్డి, మనవడు విఠలేశ్వరరెడ్డిలను సన్మానించారు. రూ.19లక్షలతో కొత్తగా నిర్మించిన రైతు సేవా కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీ హరిబాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో రాఘవేంద్రరాజు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సీడీపీవో వినతశ్రీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జాతీయజెండాను ఎగురవేశారు. ఉపాధి హామీ పథకం మండల ఏపీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. వీరకనెల్లూరు సర్పంచ్ అమరావతి, టీడీపీ మండలాధ్యక్షుడు స్వామిదాస్, జనసేన నియోజకవర్గ కన్వీనర్ యుగంధర్ పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌చార్జి సీఐ లక్ష్మన్న, సింగిల్‌విండో సొసైటీలో సీఈవో విజయ కుమార్‌రెడ్డి, పీహెచ్‌సీలో డాక్టర్ దుర్గాదేవి, సచివాలయంలో సర్పంచ్ సుబ్రమణ్యం, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో ఆంజినేయులుశెట్టి, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ రాజా జెండాలు ఎగురవేశారు.

బంగారుపాళ్యం : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అమరావతి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో నాగేశ్వరరావు, పోలీసు స్టేషన్‌లో సీఐ లక్ష్మయ్య, పాఠశాలలు, పంచాయతీలలో ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. టీడీపీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు ఎన్‌పీ జయప్రకాష్ జాతీయ జెండాను ఎగురవేశారు. మంగళపల్లి పంచాయతీలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యదర్శి కుప్పాల మురళి పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేసి, ఘనంగా సత్కరించారు. 170 గొల్లపల్లి పంచాయతీలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కోకా ప్రకాష్ నాయుడు పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేసి, సత్కరించారు.

పాలసముద్రం : ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ శ్యామల శివప్రకాష్ రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వరలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ హేమలత, ఎంఈవో కార్యాలయం ఎదుట ఎంఈవో రాజేంద్ర ప్రసాద్, వెలుగు కార్యాలయం ఎదుట ఏపీవో ఫరీద్ మస్తాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట డాక్టర్ మోహన్‌కృష్ణ, పోలీసు స్టేషన్ ఎదుట ఎస్ఐ భారతి, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల ఎదుట ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యాకమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేసి, మిఠాయిలు పంచిపెట్టారు.

పెనుమూరు : పెనుమూరు మార్కెట్ కమిటీ కార్యాలయంలో టీడీపీ మండలాధ్యక్షుడు రుద్రయ్యనాయుడు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కల్యాణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ హేమలత, హైస్కూల్‌లో కమిటీ చైర్మన్ మునేంద్ర, పరమేశ్వర్‌రెడ్డి, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ తులసిప్రసాద్, ఎమ్మార్సీలో ఎంఈవో రాజేంద్ర, భాస్కర్‌నాయుడు, నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో జాతీయ కార్యదర్శి బుల్లెట్ రవి, సచివాలయాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సెక్రటరీలు జెండా ఎగురవేశారు. కేసీపల్లి పంచాయతీ సచివాలయంలో అమర్‌నాథ్ ఆధ్వర్యంలో రూ.30 వేలు విలువైన పుస్తకాలు అందించారు.

శ్రీరంగరాజపురం : ఎస్ఆర్‌పురం టీడీపీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు.

పాఠశాలలు, కార్యాలయాల్లో జెండా పండగ


బహుమతులు అందజేస్తున్న శైలజాకుమారి


జెండా ఎగురవేస్తున్న కరస్పాండెంట్ భాస్కర్


విద్యార్థులకు బ్యాగుల వితరణ

చిత్తూరు (సెంట్రల్), ఆగస్టు 15: నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. డీఈవో కార్యాలయంలో డీఈవో దేవరాజు, పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జీవనజ్యోతి, ఎస్‌వీ సావిత్రమ్మ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మనోహర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జానకారపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో కార్పొరేటర్ లక్ష్మణ స్వామి జెండా ఎగురవేయగా స్పిక్, గ్రీన్‌స్టార్ ఫెర్టిలైజర్ ఆధ్వర్యంలో జిల్లా సేల్స్ అధికారులు సందీప్‌కుమార్, ప్రశాంత్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు అందజేశారు. బృందావన్ పాఠశాలలో కరస్పాండెంట్ శైలజాకుమారి, డైరెక్టర్ ప్రియతేజ, రాంనగర్ కాలనీలోని హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ భాస్కర్, డైరెక్టర్ త్రివేణి జెండా ఎగురవేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.